పాలకుర్తి

# వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 306 | వరంగల్ | శనివారం, 12 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02




ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు 2

# వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోళ్లకు ముందస్తు చర్యలు

## అధికారులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాలు

**జనగామ, పాలకుర్తి వాణి:**

ఖరీఫ్ (వానాకాలం) సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ, సహకార శాఖ, మార్కెటింగ్, డీఆర్‌డీఓ, రవాణా శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళికాబద్ధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డీఆర్‌డీఓ భాస్కర్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి సురేష్‌రెడ్డి,



డీఎం సీఎస్ హతిరామ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోనీ, డీసీఓ కరుణ, రవాణా శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్

**హైదరాబాద్, పాలకుర్తి వాణి:** అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కార్యాలయంలో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం, పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో ఇరువురు నేతలు సానుకూలంగా చర్చించారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# పూర్ణాహుతితో ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :**
జనగాం జిల్లా పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీన రసింహస్వామి దేవాలయంలో శుక్రవారం పూర్ణాహుతితో శ్రావణమాస ఉత్సవాలు ముగి శాయి.ఈ సందర్భంగా స్వామివారికి గవ్యాం తపూజలు విశేషాలంకరణ. శ్రీ సూక్త పూజా విధానము లలితా సహస్రనామ చండీ హవనము, బిల్వార్చన, కుంకుమార్చన, తులసి అర్చన, పరివారదేవత హవనములు, పూర్ణాహుతి, న ీరాజనమంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, విశ్వక్ సేన్ చౌదరి దంపతులు, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం, నాగరాజు,, దేవగిరి సంతోష్ శర్మ, దేవగిరి ,శ్యాం శర్మ, సునీల్,ఆలయ సిబ్బంది సరోజన, ముంజె రాములు, రమేష్,భక్తులు పాల్గొన్నారు.





## గానుగుపహడ్‌లో తల్లిపాల వారోత్సవాలు

**పాలకుర్తి వాణి, జనగామ :** గానుగుపహడ్ అంగన్వాడీ 1 కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలలో డాక్టర్ మహేష్ మాట్లాడుతూ.. పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించడం బిడ్డకు మొదటి టీకాతో సమానమని, ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టడంపై అవగాహన కల్పించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్, అంగన్వాడీ టీచర్ కె.శ్రీదేవి, ఆశా వర్కర్ ఇందిర, ఆయా, గర్భిణులు మరియు బాలింతలు పాల్గొన్నారు.



# భూముల సర్వేను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**పాలకుర్తి వాణి, దేవరుప్పల :**
నక్షలు సరిగా లేని (నాన్ కాడాస్ట్రల్) భూముల సర్వే ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. జనగామ జిల్లాలోని దేవరుప్పుల మండలం చౌడూరు గ్రామంలో కొనసాగుతున్న నాన్ కాడాస్ట్రల్ (సరిగాలేని నక్షలు) భూముల సర్వే పురోగతిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోజువారీ లక్ష్యాలను తప్పకుండా చేరుకోవాలని సూచించారు. ఇందుకోసం 6 సర్వే బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయని, 6 డీజీపీఎస్ రోవర్స్ వినియోగిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. చౌడూరులో మొత్తం 1,625 ఎకరాల సర్వే లక్ష్యంగా ఉండగా 1,315 ఎకరాల సర్వే పూర్తయిందని తెలిపారు.ల్యాండ్ సర్వే ఏడీ మన్యంకొండ, దేవరుప్పుల తహసీల్దార్ అహ్మద్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ మహేందర్, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.





## టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డికి

# ఘన స్వాగతం

పాలకుర్తి వాణి, హైదరాబాద్ : అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) వైస్ ప్రెసిడెంట్, హెచ్‌జేఆర్ ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు, వెట్టా ఇండియా (WETA India) వ్యవస్థాపకురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డికి హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయానికి పెద్ద సంఖ్యలో చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులు పుష్పగుచ్ఛాలు అందజేసి, నినాదాలతో ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి ఆత్మీయ స్వాగతం పలికారు. అమెరికా పర్యటన విజయవంతంగా పూర్తి చేసి స్వదేశానికి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా పర్యటనలో వివిధ నగరాల్లో నిర్వహించిన ప్రవాస భారతీయుల సమావేశాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య మరియు సేవా కార్యక్రమాల విస్తరణకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు మరియు సేవా కార్యక్రమాల గురించి ప్రవాస భారతీయులతో విస్తృతంగా చర్చించి వారి నుండి విశేష ఆదరణ పొందారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, అమెరికాలోని ప్రవాస తెలుగు ప్రజలు చూపించిన ప్రేమ, ఆదరణ జీవితాంతం మరువలేనిదని అన్నారు. ప్రవాస భారతీయుల సహకారంతో తెలంగాణలో విద్య, మహిళా సాధికారత, యువత ఉపాధి, ఆరోగ్యం వంటి రంగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సేవే తన లక్ష్యమని, ప్రజల ఆశయాల సాధన కోసం మరింత అంకితభావంతో పని చేస్తానని పేర్కొన్నారు. విమానాశ్రయంలో జరిగిన ఈ స్వాగత కార్యక్రమంలో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నల్ల మాస రమేష్ గౌడ్, పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341